


చేవెళ్లలో ఓటు వేయడానికి బారులు తీరిన మహిళలు



కొడిపల్లిలో నాయకులతో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి దంపతులు

# పోలింగ్ ప్రశాంతం

అల్లాదుర్గం, నవంబర్ 30 : అల్లాదుర్గం మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండల వ్యాప్తంగా 75 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలోని పోలింగ్ బూత్‌లో ఈవీఎం మొరాయించడంతో పోలింగ్‌కు అరగంట పాటు అంతరాయం ఏర్పడింది. సీతానగర్ గ్రామంలో అత్యధికంగా 93 శాతం పోలింగ్ జరిగింది.

### టేక్మాల్‌లో..

టేక్మాల్, నవంబర్ 30 : మండలంలోని 37 పోలింగ్ కేంద్రాల్లో అధికారులు, పోలీసుల సమక్షంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. టేక్మాల్ మండల వ్యాప్తంగా 84.29 శాతం పోలింగ్ నమోదు కాగా, ఉదయం మందకొడిగా సాగిన పోలింగ్ మధ్యాహ్నం తర్వాత ఊపందుకున్నది. మండలంలోని 28755 ఓట్లకు గానూ 24329 ఓట్లు పోలయ్యాయి.అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, ఓటింగ్ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. మండలంలో షాబాద్ నందు అత్యధికంగా ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోగా, టేక్మాల్‌లోని ఒక బూత్‌లో అత్యల్పంగా ఓటును వినియోగించుకున్నారు. తిరిగి సాయంత్రం ఓటింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను ఎన్నికల సిబ్బంది స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు.

### పెద్దశంకరంపేటలో..

పెద్దశంకరంపేట, నవంబర్30 : పెద్దశంకరంపేట మండలంలో గురువారం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పేట మండలంలో 30084ఓట్లకు గానూ 25890 మంది ఓటర్లు తమ ఓట్యుక్కును వినియోగించుకోగా, 86.5 శాతం ఓటింగ్ నమోదైంది.



రేగోడ్ : ప్యారారంలో పోలింగ్ బూత్‌లోకి ట్రైసైకిల్ పై వృద్ధురాలిని తరలిస్తున్న వలంటీర్లు

## మంచి పాలకులను ఎన్నుకోవచ్చు..



ఓటు హక్కు వినియోగంతోనే మంచి పాలకులను ఎన్నుకోవచ్చు. రాజ్యాంగం కల్పించిన అతిముఖ్యమైన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. తాను మొదటిసారి మంచి పాలకుడిని ఎన్నుకోవాలని నావంతు ఓటేశా. మొదటిసారి ఓటేసినందుకు చాలా హ్యాపీగా ఉంది.

**- రామారం చంద్రిక, తిమ్మాపూర్, శివ్వంపేట**

## రాజ్యాంగం కల్పించిన హక్కు..



ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు. నేను బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని. తెలంగాణలో సాధారణ ఎన్నికలు ఉండడం వల్ల ఉద్యోగానికి సెలవు పెట్టి ఓటు వేసేందుకు మా సొంత గ్రామానికి వచ్చి ఓటేశా. ఓటు హక్కుతోనే మంచి పాలకులను ఎన్నుకునే అవకాశం ఉందనే ఉద్దేశంతో ఓటు హక్కును వినియోగించుకున్నా.

**- దుర్గం ప్రశాంత్, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి, దంతాన్‌పల్లి, శివ్వంపేట**

## చాలా సంతోషంగా ఉంది..



మొదటిసారి ఓటేసినందుకు సంతోషంగా ఉన్నది. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అధికారులు అవగాహన కల్పించడంతో ఓటరు నమోదు చేసుకున్నా. ఓటు అనే వజ్రాయుధంతో మంచి పాలకులను ఎన్నుకోవచ్చని, ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ఓటేశా.

**- రామారం పల్లవి, తిమ్మాపూర్, శివ్వంపేట**

## అన్నదమ్ములిద్దరం ఓటేశాం..



మా అన్నదమ్ములిద్దరికీ ఒకేసారి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కలిగింది. మొదటిసారి ఓటేసినందుకు సంతోషంగా ఉన్నది. మా తల్లిదండ్రులు ఓటు హక్కు వినియోగించుకోవాలని తమను ప్రోత్సహించారు.ఓటు హక్కుతో మంచి పాలకులను ఎన్నుకోవచ్చు.

**- ఎండీ సఫియాన్ అహ్మద్, ఎండీ ఫర్హాన్ అహ్మద్**



ఝూన్సీలింగాపూర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు రామకిష్టయ్య



పెద్దశంకరంపేటలో బారులు తీరిన ఓటర్లు



పెద్దశంకరంపేట మండలం మాడ్చట్‌పల్లిలో బారులు తీరిన ఓటర్లు



మర్వెల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్న స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి



తూప్రాన్ మున్సిపల్‌లో ఓటేసి వీల్ చైర్‌లో బయటకు వస్తున్న వృద్ధురాలు



టేక్మాల్ : వృద్ధురాలికి సాయం చేస్తున్న ఎన్‌సీసీ విద్యార్థి



చిన్నశంకరంపేట అంబాజిపేటలో ఓటు వేసేందుకు వెళ్తున్న వృద్ధురాలు


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.